క్లుప్తంగా

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

చాపాడు : మండలం పరిధిలోని పల్లవోలు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఎయిడ్స్, హెచ్ఐవీ నిర్మూలనపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ స్కీం సూపర్‌వైజర్ దర్బార్ మాట్లాడుతూ.. ఎయిడ్స్, హెచ్ఐవీ నిర్మూలన పట్ల ప్రభుత్వం అనేక విధాలుగా ప్రజలను చైతన్యపరిచేందుకు వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రాణి, సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయండి

ప్రొద్దుటూరు : ఈనెల 27, 28న విజయవాడలో జాతీయ కార్మిక, కర్షక సంఘాల వేదికల పిలుపు మేరకు చేపడుతున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు కోరారు. మండలంలోని పెన్నానగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో మహాధర్నాకు సంబంధించి బుక్ లెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రధాని మోదీ విడనాడి రైతుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యేసోబ్, మధు, రవిప్రసాద్ పాల్గొన్నారు.

రైతులను చైతన్యపరచండి

బద్వేలు (అట్లూరు): ప్రస్తుత కాలానుగుణంగా పంటలు సాగు చేసుకునేందుకు రైతులను చైతన్యపరచాలని బద్వేలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. బద్వేలు ఏడీఏ కార్యాలయంలో శుక్రవారం బద్వేలు, గోపవరం, అట్లూరు, సిద్దవటం వ్యవసాయ అధికారులతో పాటు బద్వేలు ఇంటిగ్రేటెడ్ అగ్రీల్యాబ్ వ్యవసాయ అధికారిణి మాధురితో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో ఆరుతడి పంటల సాగుపై, అలాగే చిరుధాన్యాల సాగుపై రైతులను మొగ్గుచూపేలా చైతన్యపరచాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈఈ చిన్నస్వామి నాయక్, ఏఈఈ వెంకట మహేష్ తెలిపారు. 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా సరఫరా ఉండదన్నారు. గృహ, వాణిజ్య వినియోగదారులు గమనించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బద్వేలు అర్బన్ : బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని బద్వేలు మండలం పుట్టాయపల్లె బీసీ కాలనీ, గోపవరం మండలం లక్కవారిపల్లె, ఎస్.రామాపురం హరిజనవాడ, అట్లూరు మండలం అట్లూరు-1 అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని, ఈ నెల 30వ తేదీలోపు బద్వేలు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.


భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర

మైదుకూరు : మైదుకూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామ పూజిత అక్షింతల శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న జన జాగరణ అభియాన్‌లో భాగంగా శోభాయాత్ర చేపట్టినట్లు వీహెచ్‌పీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

గోపవరం : సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గోపవరం, బేతాయపల్లె సచివాలయాలను పరిశీలించారు. అనంతరం గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు విజయకుమార్, శ్రీనివాసులరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం



బోరు తవ్వకానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

మైదుకూరు : మండలంలోని తిప్పిరెడ్డిపల్లె పంచాయతీలోని ప్రకాష్‌నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను సర్పంచ్ బండి నాగేంద్ర పరిష్కరించారు. గ్రామంలో ఉన్న బోర్లలో నీరు అడుగంటడంతో నీటి సమస్య ఏర్పడింది. సర్పంచ్ నాగేంద్ర, కడపకు చెందిన యోగానంద ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో శుక్రవారం కొత్త బోరును వేయించారు. కొత్త బోరు విజయవంతం అయి తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ప్రకాష్ నగర్ కాలనీ వాసులు సర్పంచ్ నాగేంద్రకు, స్వామినాథన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సుపరిపాలన కావాలంటే మళ్లీ జగనే రావాలి



గోపవరం: టీ.సంద్రపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



ప్రొద్దుటూరు : పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మైదుకూరు : సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించిన శెట్టిపల్లె నాగిరెడ్డి



కాశినాయన : ఓబుళాపురంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధ



బద్వేలు అర్బన్ : లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరిస్తున్న నాగార్జునరెడ్డి

మైదుకూరు : రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే ఏపీకి ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రావాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గంజికుంట సచివాలయం పరిధిలోని లెక్కలవారిపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని వివరించే బోర్డును నాగిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, ఈఓపీఆర్డీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు.

– మున్సిపల్ పరిధిలోని విజయనగర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షుడు మదీనా దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరులో....

దువ్వూరు : జగనన్న ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇడమడక గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, జేసీఎస్ కన్వీనర్ ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీకాంత్, రామమునిరెడ్డి, శ్రీనివాసులు, మద్దిలేటి పాల్గొన్నారు.

చాపాడులో...

చాపాడు : వలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని వివరించాలని మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. చాపాడులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు కలిగిన రూ.18కోట్ల లబ్ధి వివరాలతో కూడిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ప్రదర్శించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మహబూబ్ బీ, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి

– ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

గోపవరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని టీ.సంద్రపల్లె సచివాలయం పరిధిలో ఎంపీడీఓ హసీనా అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ పాలనకు, సీఎం వైఎస్ జగన్ పాలనకు బేరీజు వేసుకుని ప్రజలు మరోసారి జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీ.సంద్రపల్లె సచివాలయం పరిధిలో 1258 కుటుంబాలకు గాను దాదాపు రూ.24 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిందన్నారు. సంక్షేమ అభివృద్ధి విప్లవాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో బద్వేలు మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ తిరుపాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనే రావాలి

– ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కాశినాయన : రాష్ట్రం ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే తిరిగి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఓబుళాపురం సచివాలయ ఆవరణలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, సర్పంచ్ జయమ్మ, బూత్ కన్వీనర్ రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటక్రిష్ణారెడ్డి, కొండారెడ్డి, అంకిరెడ్డి పాల్గొన్నారు.

బి.కోడూరులో...

బి.కోడూరు : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ దావీదు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దుళ్ళపల్లె సచివాలయం పరిధిలో సర్పంచ్ పీరయ్య అధ్యక్షతన ఎంపీడీఓ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. వాటర్‌షెడ్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శేషారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దమూర్తి రామకృష్ణారెడ్డి, సుబ్బిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, సి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సమ న్యాయం

– పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి

బద్వేలు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతోందని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివానగర్ సచివాలయం ఆవరణలో శుక్రవారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి పుస్తకాలను విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు వెంకటకృష్ణ, నాగేశ్వర్‌రావు, దుద్దుకూరుసత్యం, ఓబుల్‌రెడ్డి, కరీముల్లా, ప్రతాప్‌కుమార్, తిరుపతిరెడ్డి, మౌలాలి, రెడ్డెయ్య, షఫి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే జగనన్నే రావాలి

అట్లూరు : పేదల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రి జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకుందామని జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మడపూరు సచివాలయ ఆవరణంలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సచివాలయాల మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మణ్యం వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచులు ఆర్వీ సుబ్బారెడ్డి, శ్యామలమ్మ, మండల నాయకులు పాల్గొన్నారు.

కలసపాడులో ..

కలసపాడు : మండలంలోని కలసపాడులో సచివాలయ పరిధిలో శుక్రవారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్ వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం ఆవరణలో లబ్ధిపొందిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. గృహసారథులు, వలంటీర్లకు జగనన్న కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పులి వీరారెడ్డి, కాశా సుబ్బారెడ్డి, రాంబాబు, నారాయణ రెడ్డి, సింగరయ్య యాదవ్, ఎంపీడీఓ మహబూబ్‌బీ పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఎంపీపీ బిజివేముల రమణమ్మ, జెడ్పీటీసీ వంకెల చిన్నపోలిరెడ్డిలు పేర్కొన్నారు. ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరువెంగళాపురం పంచాయతీ సచివాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బోడపాటి రామసుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : సంక్షేమంతో పాటు అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు కోరుతున్నారని ఎంపీపీ సి.వీరనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గొడ్లవీడులో ఏర్పాటు చేసిన ఏపీకి జగనే మళ్లీ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. పార్టీ మండల కన్వీనర్ మేకల రత్నకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సర్పంచ్ చెన్నకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ సిద్దారెడ్డి, పెద్దిరెడ్డి, జోగయ్య, దుగ్గిరెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ జగనన్న రావాలి

పోరుమామిళ్ల : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్లీ ముఖ్య మంత్రిగా జగనన్నే రావాలని జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు బాష, రాజశేఖర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం నాగలకుంట్ల సచివాలయంలో జరిగిన జగనన్నే మళ్లీ ఎందుకు? కార్యక్రమంలో వారు మాట్లాడారు. ముందుగా జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ కల్లూరి రమణారెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, ఎంపీడీఓ వరప్రసాదరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించాలి

ప్రొద్దుటూరు : రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ మనం సీఎంగా గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని నాలుగో వార్డు సచివాలయం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశ్వారెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, అటవి అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, 5వ వార్డు ఇన్‌చార్జి కామిశెట్టి రవితేజ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వల్లూరు నాగేంద్రారెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మంంంండలం చౌటపల్లె గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, చౌటపల్లె సర్పంచ్ మార్తల లక్ష్మీ సునీత, నాయకులు మార్తల చంద్ర ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

రాజుపాళెం : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి జగనన్నను ఆశీర్వదించాలని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అర్కటవేముల గ్రామంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బలక్షుమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, ఎంపీటీసీ శివనాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్ధి రమణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా తెప్పోత్సవం



తెప్పోత్సవంలో గంగా గౌరి సమేత ముక్తిరామలింగేశ్వరుడు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని శ్రీముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు. వేకువజామున సైకతలింగానికి, రాజరాజేశ్వరి అమ్మవారికి, చండీమాతకు, ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి విశేష పూజలు జరిగాయి. సాయంత్రం గంగాగౌరి సమేత ముక్తిరామలింగేశ్వరుని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శివనామస్మరణల మధ్య తెల్లాకుల వారి సత్రం వద్దకు గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పెన్నానదిలో స్వామి, అమ్మవార్లకు తెప్పోత్సవాన్ని వేడుకగా జరిపారు. అనంతరం పురవీధుల్లో దేవతామూర్తులను ఊరేగించారు. కార్యక్రమంలో ఈఓ నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

రాజుపాళెం : పంట సాగైన ప్రతి ఎకరాను గ్రామాల వీఏఏలు పంట నమోదు చేయాలని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి సూచించారు. మండలంలోని అర్కటవేములలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు రాకపోవడంతో మండలంలో దాదాపు 12 వేల ఎకరాలు మాత్రమే వివిధ రకాల పంటలు సాగయ్యాయని తెలిపారు. మైలవరం కాలువ కింద వెలవలి, టంగుటూరు, గోపవరం బ్రాంచ్ కాలువల్లో పూడిక తీత తీయడంతో నీరు సమృద్ధిగా వస్తోందన్నారు. దీంతో రైతులు సాగు చేసిన పంటలకు నీటి తడులు అందించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రెండవ వైస్ ఎంపీపీ సుబ్బలక్షుమ్మ, ఎంపీటీసీ శివనాగిరెడ్డి, నాయకుడు రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రేపు వన భోజనం

ప్రొద్దుటూరు కల్చరల్ : శ్రీచౌడేశ్వరిదేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం ఆధ్వర్యంలో ఆదివారం 9వ కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కళ్యాణ మండప కమిటీ అధ్యక్షుడు బండారు రఘురామయ్య పేర్కొన్నారు. కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది హత్యరాల క్షేత్రంలో వన భోజన మహోత్సవాన్ని ఏర్పాటు చేశామని తిరుగు ప్రయాణంలో సౌమ్యనాథస్వామి, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాలను దర్శిస్తామన్నారు. 11 బస్సులు, వాహనాల్లో దాదాపు 600 మంది తొగటవీర క్షత్రియులు పాల్గొంటారన్నారు. కళ్యాణ మండప కమిటీ ప్రధాన కార్యదర్శి పల్లా శేషయ్య, కోశాధికారి బండారు సూర్యనారాయణ, సభ్యులు బడిగించల రుద్రయ్య, కోనేటి రామసుబ్బయ్య పాల్గొన్నారు.

దోమతెరలు వాడాలి

బి.కోడూరు : విద్యార్థులు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటు నుండి రక్షించుకోవడం కోసం దోమతెరలు వాడాలని పోరుమామిళ్ళ మలేరియా సబ్ యూనిట్ అధికారి తక్కోలు నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం బి.కోడూరు హైస్కూల్, జూనియర్ కళాశాలలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బషీర్‌బాషా, హెల్త్ సూపర్‌వైజర్ జాన్‌విలియం, కె.కుమారి, ఆశీర్వాదమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘన సన్మానం



ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదుల సహకారం మరువలేనిదని జడ్జి పద్మశ్రీ తెలిపారు. ప్రొద్దుటూరు కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న పద్మశ్రీ సీనియర్ సివిల్‌గా పదోన్నతిపై బద్వేల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జడ్జికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జిని సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబిద్‌హుసేన్, ఉపాధ్యక్షుడు మారుతిప్రసాద్, న్యాయవాదులు ముడిమేల కొండారెడ్డి, మల్లేల లక్ష్మీప్రసన్న, జిలానిబాషా, దాదాపీర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ బాష

పోరుమామిళ్ల : ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందించేందుకు మండలాన్ని అభివృద్ధి దిశలో నడిపించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని వైస్ ఎంపీపీ సియం బాష, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సీయం బాష అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరమన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలలో ఇప్పుడు ఎముకల వైద్యులు, గైనకాలజిస్ట్ ఉన్నారని తెలిపారు. కరువు ఉన్నా చెరువుల్లో నీరున్నందున తాగు, సాగునీటి సమస్య రాలేదన్నారు.

మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని పథకాలపై శ్రమిస్తున్నామని, జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్నా పనులు చక్కగా జరుగుతున్నాయన్నారు. జగనన్న సురక్షలో స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొనడం ప్రజలకు ఎంతో మేలయిందన్నారు. ప్రతి శిబిరంలో 350 మందికి తగ్గకుండా రోగులు పాల్గొన్నారన్నారు. కుల గణన సమగ్రంగా, సంపూర్ణంగా జరగాలని, ఆడుదాం ఆంధ్రా పోటీలకు మండలంలోని 19 సచివాలయాల్లో 7 గ్రౌండ్లు మాత్రమే ఉన్నాయని, క్రికెట్‌కు రెండు మైదానాలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చే అన్ని కార్యక్రమాలు జయప్రదం కావాలన్నారు. సర్పంచులు సచివాలయ సిబ్బందితో మమేకం కావాలని, వారానికి ఒక గంట వారితో సమీక్షించాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల్లో జరుగుతున్న పనులు వివరించారు. ప్రజాప్రతినిధుల సమస్యలపై సమాధానాలిచ్చారు. సమావేశంలో సింగల్‌విండో అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దారు సంజయ్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

బద్వేలు అర్బన్ : పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ తోపుడుబండ్లు, ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని అర్బన్ సీఐ పి.యుగంధర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఫుట్‌పెట్రోలింగ్ నిర్వహించి వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు, చోరీల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సిద్దవటం రోడ్డు, మైదుకూరు రోడ్డు, నెల్లూరు రోడ్డులలో గల వ్యాపారస్తులు తమ దుకాణాలకు వచ్చే ప్రజలకు నిబంధనలపై అవగాహన కల్పించి వాహనాలు రోడ్లపై ఉంచకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. చోరీల నియంత్రణలో భాగంగా స్వర్ణదుకాణ యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అర్బన్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్ళు సుబ్బరాయుడు, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటిష్ దుష్టపాలనకు వ్యతిరేకంగా పోరాడని మొదటి స్వాతంత్య్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాజుపాళెం మండల వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజుపాళెం మండల అధ్యక్షుడు రాజారాంరెడ్డి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడకు ఘన నివాళి

ప్రొద్దుటూరు : ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శుక్రవారం రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైపీ స్వరూప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి స్వాతంత్య్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని తెలిపారు. అనంతరం బుడ్డా వెంగళరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ నాగదస్తగిరెడ్డి, రేనాటి సూర్యచంద్ర సేవా సంఘం ఉపాధ్యక్షులు టంగుటూరు మారుతిప్రసాద్, శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, ముడిమేల కొండారెడ్డి, సమన్వయకర్తలు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, గజ్జల వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, కోశాధికారి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాపిరెడ్డిపల్లె, ఉప్పలూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. మండలస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందరి మేలు కోరుతున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్యరెడ్డి, సర్పంచ్ జయమ్మ, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, సచివాలయ కన్వీనర్లు రాజారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గణేష్, కొండారెడ్డి, అంకిరెడ్డి, గురయ్య, రోశయ్య, వెంకటరెడ్డి, రాజనారాయణరెడ్డి, రాజారెడ్డి, ఎంపీడీఓ మైథిలి, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత

కలసపాడు : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాన ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లె, కట్టకిందపల్లె, జాతివర్తిపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సుదర్శన్, వావిళ్ళ ప్రభంజన్ కుమార్, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, వావిళ్ళ గురయ్య పాల్గొన్నారు.